



రోడ్డుమీద జనం బాగా ఉన్నారు. సుందరం అప్పుడే ఆఫీసు నుండి బయటకువచ్చి జనాన్ని తప్పించుకుంటూ నడుస్తున్నాడు. ఆ రోజు నెల మొదటిరోజు అంటే ఒకటవ తారీఖు! జీతాలందరికి అందేరోజు. అందుకనే ఆరోజు రోడ్డు జనంతో కళకళ లాడుతోంది. సుందరం కూడా జీతం అందుకున్నాడు. పిల్లాడికి ఏదైనా తీసుకు వెళ్దామనే ఉద్దేశ్యంతో బీసెంట్ రోడ్డువైపుకు నడక సాగిస్తున్నాడు. ఇంతలో ప్రక్క సందులోంచి ఒక కారు వచ్చింది. సుందరం సందుకు ఒక ప్రక్క నిలబడ్డాడు కారుకు దారిద్దామని. కాని కారు సుందరంముందు వచ్చి ఆగింది. ఎవరా... అని కారులోపలకు వంగి చూశాడు. ఆశ్చర్యం... కారులో శేఖరు ఉన్నాడు. ఒక్కసారి సుందరానికి ఆశ్చర్యంతోబాటు ఎంతో సంతోషము కలిగింది. శేఖరం సుందరం స్నేహితుడు చాలా రోజుల తర్వాత సుందరం ఇప్పుడు శేఖరాన్ని చూడగల్గుతున్నాడు.

"శేఖరం! చాలా మారిపోయావురా" అన్నాడు సుందరం.

చాలా రోజులకు కనిపిస్తే ఎవరైనా వదిలే డైలాగే అన్నట్లు నవ్వాడు శేఖరం.

'లోకమే మారిపోతుంటే మనుష్యులు మారడంలో విశేషంలేదు."

"ఇంతకీ నువ్వు ఏంచేస్తున్నావు."

"కారులోకి వచ్చి కూర్చో! తర్వాత చెప్తా?" అంటూ డోర్‌తీసి దిగాడు శేఖరం. మనిషి నలిగిపోయిన బట్టలలో ఉన్నాడు. కారుకు అటువైపుకు వెళ్లి డోర్ తెరిచి సుందరాన్ని కూర్చోమని చెప్పి తను స్టీరింగ్ ముందు కూర్చుని డోర్ మూసి కారు స్టార్ట్ చేసి బీసెంట్ రోడ్డువైపుకు పోనిచ్చాడు. జనాన్ని తప్పించుకుంటూ కారు మెల్లిగా పరుగిడుతోంది.

"దేంట్లో ఉద్యోగం చేస్తున్నావురా!" అడిగాడు శేఖరు జనం మీద దృష్టి నిలిపి కారు డ్రైవ్ చేస్తూ.

"ఇన్సూరెన్స్ కంపెనీలో" చెప్పాడు సుందరం.

కారును బీసెంట్‌రోడ్డు మీద నుండి ఏలూరురోడ్డు మీదకు తిప్పాడు శేఖరం. ఏలూరురోడ్డు మీద కారు మరికాస్త వేగంగా పరుగిడుతోంది. అప్పుడే చీకటి పడిందేమో లైట్లు వెలిగి దుకాణాల నిండా, రోడ్డు నిండా కాంతిని ప్రసరింపజేశాయి.

"నువు ఎక్కడ జాబ్ చేస్తున్నావురా!" ఈసారి అడగటం సుందరం వంతు అయింది.

"కనిపించటంలే"

శేఖరు నుండి వచ్చిన జవాబు అర్థంగాక మళ్లీ అడిగాడు సుందరం.

"నే నిప్పుడు ఏంచేస్తున్నానో అదేరా నా ఉద్యోగం"

"అంటే డ్రైవరా" అంటూ ఆశ్చర్యపోయాడు తను.

"అవునురా!" అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు శేఖరం.

కారు విజయాటాకీసు దాటిపోతోంది.

"డిగ్రీ పూర్తిచేశావా ?"

"ఆ ... పూర్తిచేశాను"

"మరి ఈ ఉద్యోగమేమిటిరా ! ఇంకో ఉద్యోగం ఏదీ దొరకలేదా ?"

"దొరకకేం ... దొరుకుతాయి. వుద్యోగం దొరకాలంటే ఉత్తరమో, దక్షిణమో (రికమెండేషన్, మనీ) కావాలి ఈ కాలంలో. అవిలేకే ఈ అవస్థ"

"ఏమైనా నువ్వు ఈ ఉద్యోగం చేయడం బాగాలేదురా !"

"నువ్వు ఏదైనా ఇప్పిస్తావా ? ఇప్పిస్తానంటే ... చెప్పు. ఈ క్షణంలో ఈ డ్రైవర్ ఉద్యోగం మానేస్తాను."

తను అనుకోని ప్రశ్న శేఖరం నోటి నుండి వచ్చేటప్పటికి సుందరం ఏమీ మాట్లాడలేక పోయాడు. శేఖరం చెప్పిందాంట్లో సుందరానికి తప్పు కనిపించలేదు. నిజానికి ఈరోజుల్లో డబ్బు, రికమెండేషన్ ఈ రెండూ ఉద్యోగానికి ఆయుధాలు. ఈ రెండింటిలో ఏది లేకపోయినా ఉద్యోగం రావడమనేది అంత తేలిక గాదు. అంతదాకా ఎందుకు! తనుమాత్రం ఉద్యోగంలో ఎలా జేరాడు ? మామయ్య రికమెండ్ చేస్తేనేకదా ! తనే రికమెండేషన్‌మీద జేరినవుడు, తను శేఖరానికి ఎక్కడ ఉద్యోగం ఇప్పించకలడు. ఇది కలలోమాట. ఒకవేళ మామయ్య రికమెండ్ చేయక పోయివుంటే తనుకూడా శేఖరం పరిస్థితిలో ఉండవలసి వచ్చేదా ! ఆ ఆలోచన రాగానే సుందరం శరీరం కొద్దిగా వణికింది.

కారు కనకదుర్గా సినిమాహాలుకు కొద్దిపైన ఆగింది. కారులోనుండి శేఖరం క్రిందకు దిగాడు.

"ఇక్కడ ఏమైనా పని వుందా ?" కారు దిగకుండానే అడిగాడు తను

"ఏమంత పెద్ద పనికాదు. మా ఓనరు దగ్గరకు వెళ్లి ఒక విషయం మాట్లాడాలి, మాట్లాడి వచ్చేస్తాను." అని చెప్పి వెళ్లిపోయాడు శేఖరు.

ఒంటరిగా కూర్చున్న సుందరానికి ఏమీ తోచలేదు. కారులో వెనుకకు జారగిలపడి ఆలోచనలలో మునిగిపోయాడు.

*   *   *

**అప్పుడే తను కాలేజీలో ఇంటర్లో** క్రొత్తగా జేరిన రోజులవి. తను ఒక్కడే కాదు. కాలేజీలో చాలామంది క్రొత్తగా జేరిన రోజులవి. కాలేజీ వాతావరణం చూసేటప్పటికి అప్పుడు తనకు అనిపించింది. కాలేజీకి, హైస్కూలుకి ఎంత తేడానో అని ! ఆ రోజా మొట్టమొదట తను కాలేజీకి రావటం. అంత వరకు కాలేజీలను బయటనుండి చూడటమే కాని, తను లోపలకు ఎప్పుడూ అడుగుపెట్ట లేదు. కాలేజీ బెల్లు మ్రోగింది. తన గుండెలు వేగంగా కొట్టుకోవటం మొదలెట్టాయి. తన క్లాసు రూం వెతుక్కొని క్లాసుకు జేరేటప్పటికి ఐదు నిమిషాలు ఆలస్యమైంది. అప్పటికే లెక్చరర్ క్లాసుకి వచ్చేశాడు. తన గుండెలు ఇంకా వేగంగా కొట్టుకోవడం మొదలెట్టాయి.

"మే ఐ కమిన్ సర్" ఎట్లాగో గొంతు పెగుల్చుకొని అడిగాడు తను.

"యస్, కమిన్" తల తన వైపుకు తిప్పకుండానే జవాబిచ్చాడు లెక్చరర్.

క్లాసంతా కొత్త కొత్త మొహాలు కనిపిస్తున్నాయి. తను తలవంచుకుని రెండవ బెంచీలోకి వెళ్లి కూర్చున్నాడు. నోటీసు బోర్డులో నున్న టైమ్‌టేబిల్ రాసుకున్నట్లు గుర్తుకు రాగానే, ఫస్టు అవర్ ఏమిటో అని ఆత్రంగా పుస్తకం తెరిచి చూసుకున్నాడు ఫస్ట్ అవర్ తెలుగు. తను ఆశ్చర్య పోయాడు లెక్చరర్‌ని చూసి కారణం ! హైస్కూలు మాస్టారుకు వున్నట్టు, ఒకపిలకా, ఒక సంచి, ఒక కండువా ఉంటాయి. అని వూహించుకున్నాడు తను. కానీ లెక్చరర్ తన వూహాలకు చాలా వ్యతిరేకంగా ఉన్నాడు. పేంటు, చొక్కా వేసుకొని టక్ చేసుకొని టిప్, టాప్ గా వున్నాడు. లెక్చరర్‌ని చూసేటప్పటికి ఈయన తెలుగు లెక్చరరేనా ! లనే అనుమానంకలిగింది తనకు. ఇంతలో


"సైలెన్స్, ప్లీజ్"అన్నారు కూర్చున్న సీటులోంచి లేస్తూ పుస్తకంతీసి విద్యార్థిని, విద్యార్థులందరూ పాఠం వినడానికి అన్నట్లు మొహాలను లెక్చరర్ వైపుకు తిప్పారు. ఇంతలో లెక్చరర్ ఏం ఆలోచించుకున్నాడో ఏమో పుస్తకం టేబుల్ మీదపెట్టి ఒక్కొక్కరి పేర్లు అడుగుతూ పరిచయం చేసుకోవడం మొదలుపెట్టాడు. పేర్లను అడుగుతూ ఆపేర్లమీద కామెంట్ చేస్తూ, నవ్వించడం మొదలెట్టాడు. బాయ్ స్టూడెంట్సు వంతు అయిపోయింది. గరల్ స్టూడెంట్సు వంతు వచ్చింది. బాయ్ స్టూడెంట్సు అందరూ ఊపిరి బిగపెట్టారు. ఎవరెవరు ఏ యేపేర్లు చెప్తారో అని. తను కూడా అందరిలాగా ఊపిరి బిగపట్టాడనే చెప్పాలి.

ఫస్టు బెంచిలో చివర కూర్చున్న ఒక అమ్మాయి "వనజ" అని తనపేరు చెప్పింది.

"ఎంత మధురమైన స్వరం" ఆడగొంతును అనుకరిస్తూ బాయ్ స్టూడెంట్సులో ఎవరో అన్నారు వెనుక నుంచి. ఆ మాట వినగానే క్లాసంతా ఒక్కసారి నవ్వారు. ఆ అమ్మాయి పాపం ! తలవంచుకొని కూర్చుండిపోయింది. ఇంతలో లెక్చరర్ కస్సున లేచాడు.

"మీరు ఇప్పుడే కాలేజీలోకి అడుగు పెట్టారు. ఇప్పటి నుండే పిచ్చి వేషాలు వేయకండి ! తోకలు కత్తిరిస్తాను జాగ్రత్త ! మొదటిసారి కాబట్టి వూరుకుంటున్నాను. ఈసారి ఇలాంటివి జరిగితే ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ చేయవలసి వస్తుంది" అన్నాడు మనిషి కోపంతో ఊగిపోతూ.

" అలాగా ... ... ! " వఖ్లీ వెనుక



నుండి ఎవరిదో స్వరం వినిపించింది

మళ్లీ క్లాసంతా నవ్వులతో నిండిపోయింది లెక్చరర్ కోపంతో వెనుక బెంచీల వైపు వెళ్లారు వెనుక బెంచీ వాళ్లు నిశ్శబ్దంగా కూర్చున్నారు మొదటి బెంచీలో వాళ్లు విశేషం! ఏంజరుగుతుందా అని వెనుకకు తిరిగారు వెనుక బెంచీవాళ్లలో ఎవరు అల్లరి చేశారో కనుక్కోలేక, తిరిగి తన యథాస్థానానికి వచ్చి పుస్తకం తీశారు లెక్చరర్ ఇంతలో అటెండర్ క్లాసులోకి ప్రవేశించాడు

"తుకారాం వచ్చాడోయ్' వెనుక నుండి పలికింది మునుపటి స్వరమే

ఈసారి ఆడపిల్లలతో సహా అందరూ

దేహపుష్టికి ఆరోగ్యానికి
ఎండితీ డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17

అజీర్ణం
వల్ల మీరు
భయపడుతున్నారా!
హ్యాలెట్స్
మిక్స్చర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి


పి జె హ్యాలెట్ & సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SAA/CJH/1191

# పాపం! శేఖరం!

నవ్వేశారు లెక్చరర్ ఏమి చేయలేకపోయారు అటెండర్‌ని చూసిన వాళ్లకు "భక్త తుకారం" లో నాగేశ్వరావుకు చేసిన మేకప్ గుర్తుకు వస్తుంది అందుకనే ఆ పేరు అటెండరుకు సరిపోయింది అనుకున్నాడు తను అటెండర్ ఇదేమీ పట్టించుకోకుండా రిజిష్టర్ టేబుల్ మీద పెట్టి వెళ్లిపోతూ తనదే చక్కని "స్మయిలింగ్ ఫేసన్న"ట్లు ఒక్క నవ్వు నవ్వేసి అక్కడి నుండి బయటకు వెళ్లిపోయాడు

"అబ్బ ఏం నవ్వు నవ్వాడ్రా!" పలికింది మునుపటి స్వరమే

ఈసారి పిల్లలతోపాటు లెక్చరర్‌కు కూడా నవ్వు వచ్చింది కాని గట్టిగా నవ్వలేదు తన పెదాలపైనే దాచుకున్నాడు తరువాత లెక్చరర్ రిజిష్టర్ తీసి "ప్రజెంట్" వేసి పాఠం చెప్పడానికి పుస్తకం తెరిచాడు అప్పటికి అరగంట పైనే గడిచిపోయింది ఏవో రెండు పద్యాలు చెప్పి తన పని పూర్తి అయింది అనిపించుకొని క్లాసు నుండి బయట పడ్డాడు తరువాత అవర్ పావుగంట గడిచినా ఎవరు రాలేదు కొంతమంది విద్యార్థులు ఇంక లెక్చరర్ రాడనే ఉద్దేశ్యంతో వరండాలోకిపోయి నిలుచున్నారు తనుమటుకు కూర్చున్నచోటు నుండి కదలలేదు తన వెనుకవైపు ఏదో గొడవ జరుగుతుంటే వెనుకకు తిరిగి చూశాడు

"భలేగా అల్లరి చేశావురా శేఖరం!" అన్నాడు ఒకడు

"ఇలాగే ఏడ్పించాలిరా!" ఇంకొకడి కామెంట్

"నీకింత ధైర్యం ఎక్కన్నుండి వచ్చిందిరా!' మరొకడి ఆశ్చర్యం

వీళ్లందరి పొగడ్తలు వింటూ కాళ్లు బెంచీమీద పెట్టి, వెనుకకు వాలి చిద్విలాసంగా కాళ్లు ఊపుతూ కూచున్నాడు ఒకడు తను అతనే "శేఖరం" అయివుంటాడని వూహించుకున్నాడు వాడిని పొగిడేవాళ్లు, శేఖరం ఒకే స్కూలునుండి వచ్చినట్లున్నారనికూడా తను ఊహించగలిగాడు అంతలో వరండాలో నుంచున్న కొందరు లోపలకు ఒకళ్లనొకళ్లు తోసుకుంటూ "ప్రిన్సిపాల్ వస్తున్నాడు," "ప్రిన్సిపాల్ వస్తున్నాడు" అంటూ వారి వారి స్థానాలలోకి పోయి కూర్చున్నారు సుందరం తన ఆలోచనలను కట్టిపెట్టి ముందుకు తిరిగి సరిగ్గా కూచున్నాడు ప్రిన్సిపాల్ క్లాసులోకి అడుగు పెట్టాడు

"మీదేక్లాసు" అడిగాడు ప్రిన్సిపాల్

"జూనియర్ బై పి సర్!" చెప్పాడు తను

"మీకిప్పుడు ఏ అవర్ ?"

"ఇంగ్లీషు" ముందు బెంచీలో ఒకతను లేచి చెప్పాడు

"గొడవ చేయకుండా కూర్చోండి నేను ఇప్పుడే లెక్చరర్‌ని పంపిస్తాను" అని చెప్పి వెళ్లిపోయాడు ప్రిన్సిపాల్

కొద్దిసేపటికి ఇంగ్లీషు లెక్చరర్ ధుమధుమలాడుతూ క్లాసులోకి అడుగు పెట్టాడు ప్రిన్సిపాల్ పంపటంవల్ల కోపంవచ్చిందేమో అనుకున్నాడు తను కాని కాసేపయ్యాక కూడా అయన కోపం తగ్గకపోయేసరికి ఆయన స్వభావమే అంత కాబోలు అనుకున్నాడు తను విద్యార్థినీ, విద్యార్థులను పరిచయం చేసుకోకుండానే చిరాకుగా పాఠం చెప్పేసి వెళ్లిపోయాడు ఆయన చెప్పిన పాఠం ఎవరికీ అర్థంకాలేదు తరువాత అవర్స్ అన్నీ ఇంట్రెస్ట్‌గా జరిగాయి

తన మొదటిరోజు కాలేజీ జీవితం ఆ విధంగా గడిచిపోయింది కాలేజీలో ఒక నెల రోజులవరకూ ఉల్లాసంగా గడిచిపోయింది తనకు తెలియకుండానే కాలం ఆరు నెలలు గడచిపోయాయి శేఖరం క్లాసులో ఎంత అల్లరిచేస్తాడో అంత బాగా చదువుతాడని గ్రహించగలిగాడు తను ఈ ఆరు నెలల కాలంలో శేఖరానికి, తనకు స్నేహం ఏర్పడింది తనకు తెలియని పాఠాలన్నీ శేఖరంచేత చెప్పించుకొనేవాడు ఫస్ట్ఇయర్ ఎగ్జామ్స్ ముగించామనిపించారు శేఖరం తను సెలవలలో చాలాసార్లు సుందరం ఇంటికి శేఖరం వచ్చేవాడు శేఖరం తను సెలవలలో చలా సరదాగా గడిపారు కాలేజీలు మళ్లీ తెరిచారు శేఖరం క్లాసు మొత్తానికి ఫస్ట్ వచ్చాడు తను మాత్రం నలభై అయిదు శాతం మార్కులు సంపాదించుకోగలిగాడు కాలేజీలు రెండవ సంవత్సరము తెరచిన మూడు నెలలకు శేఖరం తల్లిని కోల్పోయాడు దానితో శేఖరం పెద్ద షాక్ తిన్నాడు మునుపటిలా చదవటం ఇతరులను నవ్వించడం మానేశాడు రెండవ సంవత్సరము పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. తను శేఖరం వాళ్లింట్లోనే చదవటం

## పాపం ! శేఖరం !

మొదలు పెట్టారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ తను శేఖరాన్ని చదవమని ఎంతో ప్రోత్సహించాడు. కారణం ! అప్పటికి శేఖరం తల్లిపోయిన బాధను మరచిపోలేక పోయాడు

ఇద్దరు పరీక్షలు బాగా రాశారు. ఈ సారి తనకు కూడా క్లాసు వస్తుందని అనుకున్నాడు తరువాతే నాన్నగారికి కాకినాడకు ట్రాన్స్‌ఫర్ అవటం, తను నాన్నగారితో కాకినాడకు వెళ్ళిపోవటం జరిగింది. తను కాకినాడ వెళ్ళే రోజు శేఖరం స్టేషన్‌కు వచ్చి తనకు వీడ్కోలు చెప్పాడు. కాకినాడకు జేరిన పదిహేను రోజులకు రిజల్ట్స్ వచ్చాయి. శేఖరం ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు. తను శేఖరం సావాస ఫలమా అంటూ సెకండ్ క్లాస్‌లో పాసయ్యాడు. తరువాత తను కాకినాడలోనే బి. యస్సీ లో జేరాడు. డిగ్రీలో జేరిన తరువాత శేఖరం నుండి తనుకూడా కాలేజీలో జేరినట్లు ఉత్తరం వచ్చింది. తనుకూడా కాలేజీలో జేరినట్లు ఉత్తరం రాసాడు శేఖరానికి. డిగ్రీలో జేరిన మూడు నెలలవరకు శేఖరం నుండీ ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. తరువాత ఉత్తరాలు రావడం ఆగిపోయాయి. తరువాత తను ఎన్నో ఉత్తరాలు రాసాడు కాని జాబు శేఖరం నుండి రాలేదు. మళ్ళీ అప్పటి తరువాత ఇప్పుడే తను శేఖరాన్ని చూస్తున్నాడు. అప్పటి శేఖరానికీ, ఇప్పటి శేఖరానికి ఎంత తేడా? అప్పుడు శేఖరం ఎంత ఉత్సాహంగా ఉండే వాడో ! అప్పటి శేఖరాన్ని ఇప్పటి శేఖరాన్ని తలుచుకొని చూస్తుంటే. "శేఖరమేనా!" అన సందేహము సుందరానికి కలుగుతోంది.

" మాట్లాడవేరా ! " అన్న పిలుపుకు సుందరం ఉలిక్కిపడి చూశాడు. కారు వేగంగా పోతోంది. శేఖరం కారులోకి ఎప్పుడు ఎక్కి, రివర్స్‌చేసి ఎప్పుడు స్టార్ట్‌చేసేడో అన్న విషయం కూడా తెలుసుకోనంతగా తను ఆలోచనలలో మునిగిపోయాడు.

"ఏం మాట్లాడాలిరా ! " అన్నాడు తను పరధ్యానంగా.

"చాలా రోజులకు కనిపించి ఏం మాట్లాడాలి ? అని అంటావేరా ! ఏదో ఒకటి మాట్లాడు. అన్నట్లు నీకు పెళ్ళి అయింది కదూ ! ఎంతమంది పిల్లలు ? "

"అయితే నేను పంపిన శుభలేఖ అందిందా ? "

"అందింది"

"మరి నా మారేజ్‌కి ఎందుకు రాలేదు" అడిగాడు నిష్ఠూరంగా తను.

"ఆ విషయం తర్వాత చెప్తాను"

కారును 'ఏలూరు కాలువ వంతెన మీద జనాన్ని తప్పిస్తూ అలంకార్ టాకీసు పక్క నుండి తీసుకువెళుతున్నాడు శేఖరం. కొంత దూరం వచ్చాక కారు ఆపి శేఖరం డోర్‌తీసి బయటకు దిగాడు

"కారు దిగరా ! కాఫీ తీసుకుపోదాం"

సుందరం డోర్ తీసుకుని కారు దిగాడు. ఇద్దరు కలసిహోటల్‌లోకి దారి తీశారు.

శేఖరం టిఫిన్‌కు ఆర్డర్ ఇచ్చాడు.

"నేను డిగ్రీలో చేరాక రాసిన ఉత్తరాలు

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
దసరా బంపర్
రు. 16,30,000
18534 బహుమతులలో
అన్ని సిరీసులకు చేర్చి
బంపర్ బహుమతి : రు, 5,00,000
లేక ట్రాక్టర్/లేత్ మెషిను/కారు మరియు మిగిలిన డబ్బు.
ప్రత్యేక బహుమతి రు. 50,000
ప్రతి సిరీసుకు
మొదటి బహుమతి ఒకటి రు. 10,000
రెండవ బహుమతులు 30. ఒక్కొక్కటి రు. 1000
మూడవ బహుమతులు 180, ఒక్కొక్కటి రు, 116.
లేక ట్రాన్సిస్టర్/వ్యవసాయపు పనిముట్లు.
నాల్గవ బహుమతులు 4000 ఒక్కొక్కటి రు 50.
ఇవేగాక, కన్సొలేషన్ బహుమతులు నిత్యావసర వస్తురూపంలో ఇవ్వబడును.
"ఏజంట్లకు లాటరీ టికెట్లు ఆంధ్ర ప్రదేశ్‌లోని స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ ఆంధ్రాబ్యాంక్, సిండికేట్ బ్యాంక్ బ్రాంచీలలో మరియు గవర్నమెంట్ ట్రెజరీ, సబ్ - ట్రెజరీలలో లభించును."
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.
ASP/APSL/744

అందాయా ?'' అడిగాడు తను.

''అందాయి''

''మరి వాటికి జాబు వ్రాయలేదేం ?''

మాట్లాడకుండా వూరుకున్నాడు శేఖరం.

''మాట్లాడవేం''

''చెప్తాను. ఒక పది నిమిషాలు ఆగు''

సర్వర్ రెండు ప్లేట్లలో ఉప్మా తీసుకొని వచ్చి టేబుల్ మీద పెట్టాడు. ఇద్దరు టిఫిను తినడం ముగించారు. కాఫీకి ఆర్డరిచ్చి శేఖరం చెప్పడం మొదలు పెట్టాడు.

''నువ్వు కాకినాడ వెళ్లిపోయాక నాకు చాలా రోజుల వరకూ ఏంతోచ లేదు. నిమిషాలను గంటలుగా లెక్కించి గడిపాను. నువ్వు సెకండ్ క్లాసులో పాసయ్యావనీ నెంబరు చూసి తెలుసుకున్నాను. ఆ సమయంలో నేను పొందిన ఆనందము ఇంతా, అంతా కాదు. నువు డిగ్రీలో జేరినట్లు రాసిన ఉత్తరానికి ప్రత్యుత్తరంగా నీకు నేనుకూడా డిగ్రీలో జేరినట్లు ఉత్తరం రాసాను. డిగ్రీలో జేరిన రెండు నెలలకు...సరిగ్గా రెండు నెలలకు అని చెప్పటం ఆపేశాడు శేఖరం. సర్వర్ వచ్చి కాఫీ కప్పులను టేబుల్‌మీద పెట్టి వెళ్లాడు. ఇద్దరు కాఫీ తీసుకున్నారు.శేఖరం కాఫీనొకసారి సిప్‌చేసి మళ్లీ చెప్పటం ప్రారంభించాడు.

''ఎక్కడ ఆపేసాను...ఆ ...ఆ... సరిగ్గా రెండు నెలలకు మా చెల్లెలికి టైఫాయిడ్ వచ్చింది.''

''సుందరికే''

''ఆ! సుందరికే! ఎన్నోమందులు వేశాము. కాని తగ్గ లేదు. పదకొండవ రోజున జ్వరం ఇంకా తీవ్రస్థాయిని అందుకుంది. ఆ రోజు ప్రొద్దున్న టెంపరేచర్ చూసినపుడు నూట ఐదు డిగ్రీలుంది. నేను చాలా భయపడ్డాను. టెంపరేచర్ తగ్గడానికి నాలుగైదు ఇంజెక్షన్లు చేయించాము. కానీ లాభము లేకపోయింది. ఆ రోజు సాయంత్రం సరిగా ఐదు గంటలకు మమ్మల్ని అందరిని విడిచి ఈ లోకం నుండి వెళ్లిపోయింది'' చివరి వాక్యాలు చెప్పేటపుడు శేఖరం గొంతు బొంగురుపోయింది. సుందరానికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇద్దరు కాఫీ తాగడం ముగించారు.

బొంగురు పోయిన గొంతును కూడదీసుకొని మళ్లీ చెప్పడం ప్రారంభించాడు శేఖరం.

''చెల్లాయి పోయాక నేను పిచ్చివాడిలా తిరిగాను. ఇంట్లో ఉన్నంతసేపు ''శేఖరన్నయా !'' ''శేఖరన్నయా !'' అని పిలుస్తున్నట్లే చాలా రోజుల వరకు భ్రమపడ్డాను. దాదాపు పిచ్చెక్కిందంటే నమ్ము ! మా నాన్నగారు కూడా నాలానే తయారయ్యారుదాదాపు. మెల్లి మెల్లిగా స్నేహాలను తగ్గించుకొని ఒంటరిగా గడపడం నేర్చుకున్నాను. డిగ్రీ రెండు సంవత్సరాలుబాగానే గడచిపోయింది. మూడవ సంవత్సరము మధ్యలో మా నాన్నగారు రిటైర్ అయ్యారు. తరువాత ఒక ఏడాది వరకు గడవడం కష్టమైంది. బి యస్సీ. పాసయ్యాక చాలా ఇంటర్వ్యూలకు వెళ్లాను. నేను వెళ్లిన ప్రతి ఇంటర్వ్యూలో మనీకి, రికమెండేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. ఈ రెండూ నాకు అందుబాటులో లేవు. అందుకనే ఇప్పుడు ఈ వృత్తి చేస్తున్నాను. రోజులు మటుకు గడిచి పోతున్నాయి ఆ తర్వాత నేను ఎవ్వరికి ఉత్తరాలు రాయలేదు'' చెప్పడం ముగించి ఒక నిట్టూర్పు విడిచాడు శేఖరం.

సర్వర్ ఇచ్చిన బిల్లు అందుకొని బయటకు నడిచాడు శేఖరం. తనుకూడా శేఖరం వెనకాలే నడిచాడు. బిల్లు శేఖరమే చెల్లించాడు. ఇద్దరు హోటలునుండి బయటకు నడిచారు.

''ఇంటి దగ్గర దిగబెడతారా ! రా !'' అంటూ కారులో కూర్చున్నాడు శేఖరం.

''ఇల్లు ఇక్కడికి దగ్గరేరా ! నేను వెళ్లగలను.''

శేఖరు బయలుదేరే ముందు తను శేఖరం నుండి అడ్రస్సు తీసుకొన్నాడు.

''మా యింటికి వస్తావుగా'' కారు స్టార్ట్ చేశాడు శేఖరం.

''తప్పకుండా.''


కారు సుందరం ముందు నుండి కదిలిపోయింది. కారు వెళ్లిపోయిన వైపుకే చూస్తూ నిలుచుండి పోయాడు చాలాసేపటి వరకు. తర్వాత ఏదో గుర్తుకువచ్చిన వాడిలా చూపులను మరల్చుకొని ఎదురుగావున్న బేకరీ వైపుకు నడిచాడు. బేకరీలో బిస్కట్లు,పౌడరు డబ్బా కొనుక్కొని ఇంటివైపుకు దారితీశాడు. ''ఇప్పటికే చాలా లేటైంది. ఈ రోజు శ్రీమతి చేత తిట్లు తప్పవు,'' అని మనసులో అనుకొంటూ తొందరగా అడుగులు వేయడం ప్రారంభించాడు.

* * *

''ఈరోజు ఇంటికి వచ్చేటప్పటికి రాత్రి ఎనిమిది అవుతుంది'' అన్నాడు తను ఆఫీసుకు వెళ్లడానికి సిద్ధంఅవుతూ.


''సర్లెండి'' అని వూరుకుంది శ్రీమతి.

సుందరం ఇంటినుండి ఆఫీసుకు బయలుదేరాడు. ఆఫీసులో పని తొందరగా పూర్తి చేసుకొని అయిదింటికల్లా ఆఫీసు నుండి బయటపడ్డాడు. ఇప్పుడు తన కార్యక్రమం ఏమిటంటే తిన్నగా శేఖరం ఇంటికి వెళ్లడం. వాడిని చూసి సుమారు నెల దాటుతోంది. ఈమధ్య కాలంలో రోడ్డుమీద ఎక్కడైనా కనిపిస్తాడని చూశాడు. కాని కనిపించలేదు. డైరీలోఉన్న శేఖరం అడ్రస్సు చూసుకొని బస్‌స్టాప్ వైపుకు నడిచాడు. అరగంటవరకు బస్సే రాలేదు. తర్వాత మొగల్రాజపురం వైపు వెళ్లే బస్సు వచ్చింది. బస్సుఎక్కి సీటులో కూర్చుని ''హమ్మయ్య'' అనుకున్నాడు. పావుగంట బస్సులో ప్రయాణం



# ద్వివిధ సాధకులు

ధర్మపథం. బులుసు వెంకటరమణయ్య



ముక్తికోసం సాధనచేసే సాధకులు రెండు విధాలుగా ఉంటారు. ఒక రకంవారు మర్కటకిశోరన్యాయాన్ని అనుసరించేవారు. మరొక రకంవారు మార్జాల శిశున్యాయం వారు జ్ఞానాన్నీ, కర్మనూ ఆశ్రయించి వున్న వారు మొదటి తెగకు చెందినవారు. భక్తి మార్గాన్ని ఆశ్రయించినవారు రెండవరకం వారు.

కోతిపిల్ల తన తల్లి కడుపును గట్టిగా పట్టుకొని వుంటుంది. ఏట్టి పరిస్థితుల లోనూ తల్లిని విడవదు. కోతులు ఒక చెట్టు మీది నుంచి మరొక చెట్టు మీదికి ఎగిరే టప్పుడున్నా కోతిపిల్లలు తమ పట్టు వదలవు. పట్టు వదిలివేస్తే ప్రమాదం తప్పదు. ఇలా అవి తమ శక్తిపైనే ఆధార పడి ఉంటాయి. ఆ విధంగానే జ్ఞాన యోగులూ, కర్మయోగులూ తమ సాధన పైనే ఆధారపడి ఉంటారు. సాధనవల్ల తమకు సర్వమూ సాధ్యపడగలదని వారి విశ్వాసం.

పిల్లిపిల్ల తల్లినే పట్టుకుని వేలాడదు. దానిని తల్లి యెక్కడ ఉంచితే అక్కడనే ఉండిపోతుంది. అక్కడినుంచి మరోచోటికి కదలమన్నా కదలదు. దానిని మరోచోటికి తీసుకొని వెళ్లాలిసి వున్నప్పుడు తల్లిపిల్లియే వచ్చి, తన కూనను జాగ్రత్తగా నోటితో కరుచుకొని తీసికొనిపోయి గమ్యస్థానాన్ని చేరుస్తుంది. పిల్లిపిల్ల తన రక్షణను గురించి తాను ఎప్పుడూ ప్రయత్నించదు. ఆలోచించ నైనా ఆలోచించదు. అన్నిటికీ తన తల్లి ఉన్నదనే ధీమాతోనే అది వుంటుంది. ఆ విధంగానే భక్తిమార్గాన్ని అవలంబించే వాడు తన కేమీ తెలియదనీ, తాను ఏమీ చెయ్యలేననీ, అన్నిటికీ ఆ భగవంతుడే ఉన్నాడనీ ప్రగాఢమైన విశ్వాసంతో ధైర్యంగాఉంటాడు.

పిల్లిపిల్లకు — మర్కటకిశోరానికున్నట్లు ప్రమాద పరిస్థితి లేనట్లే ఇతనికిన్నీ ఎప్పుడూ ప్రమాదం కలుగుతుందనే భయం వుండదు.

ఉభయ విధ సాధకులకూ వయిరీతిని మర్కటకిశోరన్యాయంతోనూ, మార్జాలకిశోర న్యాయంతోనూ ముడిపెట్టడం ప్రసిద్ధంగా ఉన్నది.

అయితే —

ఎటువంటి సాధనను చెయ్యకుండా కేవలం భగవంతుడిపైనే సమస్త భారమూ ఉంచడం సముచితం కాదు.

## పాపం ! శేఖరం !

చేసాక తను దిగవలసిన స్టేజీ వచ్చింది తను బస్సులోంచి దిగాడు.

సుందరం బస్సుదిగాక శేఖరం ఇంటికోసం వేట ప్రారంభించాడు. పావుగంట తర్వాత ఎవరో పుణ్యాత్ముడు ఇంటి గుర్తులు చెప్పి దారి చెప్పాడు. ఆయన చెప్పిన గుర్తులు ప్రకారము కొండమీద ఎడంచేతివైపున రెండో ఇల్లు. కొండఎక్కి తనకు గుర్తులుగా చెప్పిన ఇంటిముందు ఆగాడు. ఇంటిముందు చిన్న గేటు. లోపలవైపున అందముగా పెంచిన పూలతోట, తరువాత రెండు పోర్షన్ల చిన్న ఇల్లు ఉంది. శేఖరం ఈ రెండు పోర్షన్లలో, ఏ పోర్షన్‌లో ఉంటున్నాడో? అనే అను మానం వచ్చింది తనకు. ఇంతలో ఒక పోర్షన్‌లోంచి ఒక ముసలాయన పడకకుర్చీ బయటకు తీసుకువచ్చి అందులో పడు కున్నాడు. శేఖరం వాళ్ల నాన్నే! అనే అను మానం కలిగింది తనకు. ఆ...శేఖరం వాళ్ల నాన్నే! చాలా మారిపోయారు మనిషి. మనసులో అనుకొంటూ గేటుతీసి లోపలకు నడిచాడు.

''శేఖరం ఉన్నాడాండీ? ' దగ్గరగా వెళ్లాక అడిగాడు తను.

ఆయన సుందరం మాట విని ఎవరా అన్నట్లు ఆశ్చర్యంగా చూస్తుండి పోయాడు.

''నేనండీ!సుందరాన్ని! గుర్తుపట్టలేదా?''

ఆయన కొద్దిసేపు ఆలోచించి.

''ఆ ... ఆ...సుందరానివా ! చాల ఎదిగి పోయావోయ్ ! ఇప్పుడేంచేస్తున్నావు ?''

''ఇమ్మారెన్సు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానండీ !''

ఇంతలో ఏదో గుర్తుకు వచ్చిన వాడిలా లోపలకువెళ్లి ఒక కుర్చీ వేశాడు ఆయన. సుందరం కుర్చీలో కూర్చున్నాడు.

'' శేఖరం ఇంట్లో లేడాండీ ? '' మళ్లీ అడిగాడు తను.

ఎందుకో ఆయన మొహం విషాదంతో నిండిపోయింది.

''లేదు బాబూ !'' నిరసంగా వచ్చాయి ఆయన నోటి నుండి ఆ మాటలు.

''ఎక్కడకెళ్లాడండీ ?''

''ఎక్కడికీ వెళ్లలేదు బాబూ ! జైల్లో ఉన్నాడు''

''ఆ ... ... '' అంటూ కుర్చీలోంచి ఒక్కసారి లేచాడు.

# పాపం ! శేఖరం !

"అవును బాబూ ! శేఖరం జైల్లో ఉన్నాడు" చెప్పలేక చెప్పినట్లున్నాయి ఆ మాటలు.

"కారణం ఏమిటండీ" తను ఎట్లాగో గొంతు పెగుల్చుకుని అడిగాడు.

"ఏం చెప్పమంటావు సుందరం ! అంతా విధిరాత !" అంటూ ఒక్క నిట్టూర్పు విడిచాడు.

"ఇంతకీ అసలు ఏంజరిగింది"

ఆయన చెప్పడం ప్రారంభించారు.

"సరిగ్గా వారం రోజుల క్రితం కారును కిరాయిలకు తిప్పుతున్నాడు. ఎవరో ఇద్దరు శేఖరం కారును ఆపి, వాళ్లదగ్గర ఉన్న రెండు పెద్ద సూట్ కేసులను వెనుక డిక్కీలో పడవేయించి, ఇద్దరు ఎక్కి కూర్చున్నారుట. అది రాత్రి సమయం. సుమారు పది, పదకొండు ఆ ప్రాంతాలలో వాళ్లు ఎక్కారట. కారు బయలుదేరిన ఒక పావు గంటకు ఒక పోలీసు కారు శేఖరం కారువెంట పడిందిట. వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరు ఈ విషయం గమనించారు కాని శేఖరం గమనించలేదట. వాళ్లు కారును మధ్య ఆపేయించి, కారు దిగి పారిపోయారట. శేఖరానికి ఇదంతా అయోమయంగా తోచిందట. ఇంతలో పోలీసు కారు వచ్చి శేఖరం కారు ముందు ఆగిందట. పోలీసులు కారులోంచి దిగి శేఖరం కారులో సూట్ కేసులను డిక్కీలోంచి తీసి, తాళాలు బద్దలుకొట్టి చూశారుట. అందులో ఫారన్ బ్రాందీ సీసాలు ఉన్నాయట. అటువంటి సరుకు స్మగ్లింగ్ అవుతున్నట్లు ఈ మధ్య పోలీసులకు తెలిసిందట. వాళ్ళు శేఖరాన్ని అరెస్టుచేసి తీసుకెళ్లారుట. "శేఖరం జరిగింది మొత్తముచెప్పి ఎంతమొత్తుకున్నా పోలీసులు వినకుండా శేఖరాన్ని తీసుకుపోయారుట." తరువాత కారును సీలు చేసి, పోలీసులు హేండోవర్ చేసుకున్నారు."

"ఇదంతా మీకు ఎవరు చెప్పారు ?"

"శేఖరంవాళ్ల ఓనర్ ఇంటికివచ్చి చెప్పాడు! ఆ రాత్రి తను పోలీస్ స్టేషన్ కెళ్లి శేఖరును కలుసుకున్నాడుట. శేఖరు జరిగింది జరిగినట్లు వాళ్ల ఓనరుకు చెప్పాడట. ఆయన కూడా ఎంతో ప్రయత్నించాడు శేఖరును విడిపించడానికి. కాని సాధ్యం కాలేదు."

"శేఖరం ఓనరు ఎప్పుడు వచ్చి మీకు ఈ విషయం చెప్పాడు?"

"ఇది జరిగిన మరునాడు ప్రొద్దున ఇంటికి వచ్చి చెప్పాడు"

సుందరం ఏం మాట్లాడలేక పోయాడు. మళ్లీ ఆయనే చెప్పడం మొదలెట్టాడు.

"స్మగ్లింగ్ బిజినెస్ చేసినవాళ్లు బాగానే ఉన్నారు. మధ్య మావాడిని అరెస్టు చేశారు. ఈ ఆరు నెలలు గడవటం ఎట్లానో ఏమో ?" అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు.

"అంటే...శేఖరానికి ఆరు నెలల శిక్ష వేశారా ?" ఆశ్చర్యపోతూ అడిగాడు తను.

"అవును బాబూ ! నిన్ననే కోర్టు దారు తీర్పు ఇచ్చారు"

ఆ మాట విన్నాక సుందరానికి అక్కడ కూర్చో బుద్ధి కాలేదు.

"వెళ్తానండీ" అంటూ లేచాడుతను.

"మంచిది నాయనా!" అంటూ తనతో పాటు గేటువరకూ వచ్చారు.

"వెళ్తానండీ!" అని మళ్లీ ఇంకోసారి చెప్పి కొండదిగి రోడ్డుమీదకు వచ్చారు.

తన మెదడు మొద్దుబారి పోతోంది. కాళ్లు చకచకా నడవలేకపోతున్నాయి. తను నడవలేక పోతున్నాడు. అడుగులు భారంగా పడుతున్నాయి "ఏమిటి ఒక్కసారి ఇంత వీక్ అయిపోయాడుతను" అని మనసులో అనుకున్నాడు సుందరం. ఇంత చిన్న సంఘటనకు తను ఎంత నీరసించి పోయినట్లు అయిపోయాడు ! పాపం ! శేఖరం ! తను చేయని నేరానికి శిక్షను అనుభవిస్తున్నాడు.

---

## అమెరికాలో సెక్సాట

(11 వ పేజీ తరువాయి)


అఖండ విజయాన్ని సంపాదించడంతో అసభ్య సాహిత్య ప్రచురణకర్తలు రెట్టింపు వుత్సాహంతో వుంటున్నారు.

ఈ వుత్సాహం 1973 వచ్చేసరికి తగ్గింది. జనంలో వుత్సాహం తగ్గడమే గాక, యీ రకం సాహిత్యాన్ని వ్యతిరేకిస్తున్నారని, న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. యూరప్ లాగా అమెరికా కూడా యీ అసభ్య ప్రదర్శనలు, సాహిత్యాలు దురలవాటులకు, పెద్ద విరుద్ధమైన నేరాలకు మూలమని భయపడ సాగింది. టైమ్స్ స్క్వేర్‌లో యీ సాహిత్యాన్ని ఇన్నాళ్ళు విచ్చలవిడిగా అమ్ముకునే వారు నెమ్మదిగా కొట్లు మూసుకోవలసి వచ్చింది.

న్యూయార్క్ మేయరు జాన్‌లిన్డ్‌సే టైమ్స్ స్క్వేర్‌లోని యీ వ్యాపారం మీద విరుచుకు పడ్డాడు. దాంతో కొన్ని వ్యభిచార గృహాలు, అసభ్య సినిమా ప్రదర్శన హాళ్లు, సగానికి సగం తగ్గిపోయాయి కానీ, యిన్నాళ్ళు యీ వ్యాపారం మీద గుట్టలు గుట్టలుగా డబ్బు సంపాదించుకున్న వ్యాపారులకు దీన్ని తక్కువ ఆపెయ్యడం నచ్చలేదు. దాంతో "మెసేజి పార్లర్లు" పేర్లు 'టాక్సి సెంటర్స్'గా మారాయి. అక్కడికి ఏ పురుషుడైనా వెళ్లి తనకు యిష్టమైన స్త్రీతో ముచ్చటించవచ్చు. దీని వెనుక తతంగం వుండనే వుంటుంది. ఏటి

మీద, ఏటేటా పాటు మామూలు గృహాల మీద కూడా దాడి ప్రారంభించింది తత్సంబంధమైన శాఖ.

బూతు, అశ్లీలాలకు సంబంధించిన పత్రికలనుగాని సినిమాలనుగాని నిషేధించే అధికారం సుప్రీం కోర్టు




యునైటెడ్ స్టేట్స్‌లో వున్నా అన్ని రాష్ట్రాలకూ యిచ్చింది. అసభ్య ప్రచురణలు వర్గాలా ప్రత్యేకించి వ్యక్తిపతనానికి దోహదపడేటట్లు బుజావులు, దాఖలాలు లేవని ప్రెసిడెంటు కమీషను 1940 లో సమర్పించిన నివేదికను సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది.

ఈ తీర్పు వాక్స్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యము వంటి పౌర ప్రాథమిక హక్కులకు గొడ్డలి పెట్టని, యునైటెడ్ స్టేట్స్ కాన్స్టిట్యూషను అధికారాన్ని ధిక్కరించినట్లే లెక్కని యీ రకం పత్రికాధిపతులంతా ఆక్షేపించారు.

క్రమేపీ యీ సంబంధమయిన విషయ ప్రచురణ కర్తలు ప్రచురణలు మానుకున్నారు. అమ్మేవారు తమ వద్దనున్న పుస్తకాలను ప్రచురణకర్తలకు తిప్పి పంపసాగారు.

ఇదంతా యిలా వుండగా మత ప్రచారకులు సనాతనులు వుంజాతిని సుప్రీం కోర్టు తీర్పును సమర్థించారు. అమెరికా స్త్రీత విలువలనీ సాహిత్యం దిగలాగిందన్నారు. ఎక్కడికక్కడ పోలీసులు వుంజాకుని బూతు సాహిత్యాన్ని అమ్మే కొట్లమీద దాడి చేసి మూయించడమే గాక, ఆ రకం ప్రదర్శనలిచ్చే థియేటర్ల మీద కూడా విరుచుకుపడ్డారు.

మేయర్ జాన్‌లిన్సే ప్రారంభించిన యీ వేట క్రమేణా యునైటెడ్ స్టేట్స్ అంతా ప్రాకి, విజృంభించింది. (క్లారాపియాన్, పో. వ. ఫ్)